మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం | 19 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 4

## పట్టణంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు



**నల్గొండ, ఫిబ్రవరి 18(మనం న్యూస్):** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని రవీంద్ర నగర్ లో ఉన్న ఉమామహేశ్వరి స్వామి దేవాలయంల, అనేశ్వరమ్మ గుట్ట పై ఉన్న నిర్మల ఆనంద బాబా ఆశ్రమం, దేవాలయం వంటి స్తంభ దేవాలయం, గొల్ల గూడా హనుమాన్ టెంపుల్ మిర్యాలగూడ రోడ్డు బి టి ఎస్ స్పటిక లింగేశ్వర స్వామి ఆలయాలలో శనివారం ఘనంగా శివరాత్రి మహోత్సవాన్ని ఆలయల కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక హోమం నిర్వహించి ఉత్సవాలను నిర్వహించారు. జరిగే ఉత్సవాలకు భక్తులు తెల్లవారుజాము నుండి ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమామహేశ్వరి స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ చింత మోహన్, వీరబోయిన రమేష్, రచ్చ సత్తయ్య, బ్రహ్మాచారి, వేట మల్లయ్య, కోట్ల రామలింగం ,దిలీప్ కుమార్, ప్రవీణ్ కుమార్, నిర్మల ఆనంద బాబా ఆశ్రమంలో ఈశ్వర్ బాబా, చైర్మన్ మందడి గోపాల్ రెడ్డి,అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు, దామోదర్ రెడ్డి, మనోహర్ లు ఆలయాలలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించి స్వామివారి కల్యాణ మహోత్సవం సందర్భంగా హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ...శంభో శంకర

**– ఛాయా సోమేశ్వర ఆలయంలో పోటెత్తిన భకులు**

**– కలెక్టర్, ఎమ్మెల్యే కంచర్ల ,ఎంపీ వెంకటరెడ్డి, ఎస్పీ, చాడకిషన్ రెడ్డి,పిల్లి రామరాజు యాదవ్‌లు ప్రత్యేక పూజలు.**



**నల్లగొండ, ఫిబ్రవరి 18 (మనం ప్రతినిధి) :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రం పానగల్లులోని ఛాయా సోమేశ్వర ఆలయంలో శివరాత్రి వేడుకలు భక్తుల కోలాహలం, వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య అత్యంత వైభవంగా జరిగాయి.హర హర మహాదేవ శంభో శంకర అనే నినాదాలతో జాగరణ, ఉపవాస దీక్షలలో క్యూ లైన్ లో అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు శివలింగాన్ని దర్శించుకుని స్వామి కృపకు పాత్రులు అయ్యారు. ఛాయా సోమేశ్వర ఆలయంలో ఉదయం 3 గంటల నుండి స్వామివారికి నిరంతరాయంగా అభిషేకంలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక క్యూ లైన్లు, ఉచిత ప్రసాద వితరణ, మంచినీటి సదుపాయం, ఏర్పాటు చేశారు. న్యూస్ స్కూల్ విద్యార్థుల కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరింప చేశాయి.స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా ఎస్పీ కే. అపూర్వరావు, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి టిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పిల్లి రామరాజు యాదవ్ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి తోపాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పురాతన దేవాలయాల అభివృద్ధికి మన ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, మున్ముందు దేవాలయ అభివృద్ధికి విశేష కృషి చేసి భక్తులకు అన్ని రకాల సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. గత 20 సంవత్సరముల నుండి ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గంట్ల అనంతరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు సుభిక్షంగా సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రజా ప్రతినిధులు అధికారులు ఆకాంక్షించారు.ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ చైర్మన్, అధికారులను, ప్రజాప్రతినిధులను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి శాలువాలతో సత్కరించి వేద బ్రాహ్మణులచే ఆశీర్వచనం అందించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే చొరవతో అధికారులందరినీ సమన్వయపరిచి, ప్రోత్సహించి అన్ని విధాల సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, బస్సులు ఉచితంగా నడిపి భక్తులకు సేవలు అందించిన ట్రస్మా నాయకులకు, రుద్రసేన వాలంటీర్స్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి.రమణాచారి, డిఎస్పీ వీ. నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగొని రమేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్స్ బుర్రి రజిత యాదయ్య,రాజేశ్వరి మోహన్ బాబు, పి. జానయ్య, రావుల శ్రీనివాస్ రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, దేవేందర్, ఆలయ కమిటీ సభ్యులు శివప్రసాద్, హరిబాబు, శేఖర్ రెడ్డి, రవి, శ్రీనివాస్ శర్మ, కృష్ణమోహన్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



## సీఐ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్

**నడిగూడెం, ఫిబ్రవరి18(మనం న్యూస్):** నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల గ్రామానికి చెందిన నల్లగొండలో పోలీస్ శాఖలోని ఎస్పీ సీఐ పనిచేస్తున్న సత్యం తల్లి గుమ్మడిదల నాగమ్మ మృతి చెందడంతో కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షురాలు నలమాద ఉత్తం పద్మావతి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెట స్థానిక సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ, గ్రామశాఖ అధ్యక్షుడు మిడిదొడ్డి శ్రీను, మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుదీర్, మైనార్టీ నాయకులు మోసిన్ మీర్జా , గార్లపాటి వీరారెడ్డి, విశ్వనాద్‌రెడ్డి, వెంకన్న, శ్రీను, గణేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇనుపాముల శివాలయంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ ప్రత్యేక పూజలు

2 లో

## అంగరంగ వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

**....నెల్వలపల్లి గ్రామంలో భక్త జన సందోహంగా మారిన శివాలయం**



**చింతపల్లి ఫిబ్రవరి 18(మనం న్యూస్):** చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగాఆలయంలో ఈ నెల 18న నుంచి 24 వరకు కన్నుల పండువగా పూజలు నిర్వహించనున్నారు. దీంతో పాటుశివరాత్రి సందర్భంగా కృష్ణామి వేడుకలు నిర్వహించబడును.

**......కార్యక్రమాల వివరాలు:**

... 18న రుద్రాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.

....19న కల్యాణోత్సవం, తలంబ్రాలు, రాత్రి పూలతేరు చిన్నతేరు.

.....20, 21, 22 స్వామి వారికీ కన్నుల పండువగా అభిషేకాలు భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేయనున్నారు.

...23న ప్రభ....గ్రామంలో భక్తుల సందర్శనం కోసం పలు సాంసృతిక కార్యక్రమాలు నిర్వహించబడును.

.....ఈ నెల 24న స్వామి వారి ఉత్సవ మూర్తులను తేరుపై ప్రతిష్ఠించి రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

# హర హర శంభో శివ శంకర

## – కన్నుల సంబురంగా మహా శివపార్వతుల బ్రహ్మోత్సవ జాతర
## – అభిషేకాలు అర్చనాలతో భక్తుల రద్దీ



**మునుగోడు, ఫిబ్రవరి 18 (మనం న్యూస్) :** శివరాత్రి పర్వదినాన ప్రముఖ శైవ క్షేత్రాన్ని శివ శివ శంభో శంకర అంటూ శివ నామ స్మరణతో మారి మోగిపోయాయి. శివారాధన లింగ రూపంలో పూజిస్తారు. ప్రతి లింగంలోనూ శివుని జ్యోతి స్వరూపం వెలుగుతుందని నమ్మకం. ఇందులో భాగంగా మండలంలోని కొంపల్లి గ్రామంలో ప్రాచీన శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం లోను మునుగోడు మండల కేంద్రంలోని పాచిన శ్రీ శ్రీ శివరామ ఆలయంలో భక్తుల రద్దీతో నిండిపోయాయి. అభిషేకాలు అర్చనలు అమ్మవారికి కుంకుమ పూజలతో భక్తుల ఉపవాసాలతో పరమశివుని ఆరాధించారు. ఈ సందర్భంగా ప్రాచీన శివరామ ఆలయ అర్చకులు మాట్లాడుతూ అమృతం కోసం దేవానుదేవతలు క్షీర సాగర మథనం చేయు కంటే ముందే హాలాహలం పుట్టిందని ఆ హాలాహలం అలాగే విడిచి పెడితే ముల్లోకాలను దహించేసే ప్రమాదం ఉండడంతో దేవానుదేవతలు అందరూ భయాందోళన చెందుతున్న సమయంలో లోక రక్షణ కోసం మహా దేవుడైన శంకరుడు ఆ గరళాన్ని తానే మింగి గొంతులో బంధించి గరళాకంటుడయ్యాడని తెలిపారు. హాలాహల ప్రభావానికి శివుడి కంఠం కమిలి నీలంగా మారిపోవడంతో నీలకంఠేశ్వరుడిగా పేరుగాంచాడన్నారు. ఈ తాపాన్ని తగ్గించుకోవడం కోసం చంద్రుడిని తలపై ఉంచుకున్నాడని అన్నారు. నిరంతర తాపో ఉపశమనం కోసం గంగను కూడా నెత్తిన పెట్టుకున్నాడని అందుకే భక్తులు నిత్యం శివలింగానికి అభిషేకం చేస్తూ ఉంటారని అన్నారు. హాలాహలం మింగినప్పుడు దాని ప్రభావానికి శివుడు మూర్చపోయాడని ఆందోళన చెందిన దేవతలు శివుడికి మెలకువ వచ్చే అంతవరకు జాగరం చేశారని అన్నారు. అందుకే ఏటా మాఘ బహుళ త్రయోదశి నాడు వచ్చే మహా శివరాత్రి రోజున భక్తులు ఉపవాసం చేస్తూ జాగారం ఉంటారన్నారు. జాగారం ఉన్న సమయంలో శివనామ సంకీర్తనతోను జపారాధనలతోనూ కాలక్షేపం చేస్తారు. ఇదంతా మహాశివరాత్రి పర్వదినానికి గల పౌరాణిక నేపథ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ కళ్యాణ మహోత్సవంమనకు సహకరించిన దాతలు బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్, పాలకూరి నరసింహ గౌడ్,ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఉపసర్పంచ్ పందుల పవిత్ర శీను, జిట్టగొని యాదగిరి, పందుల యాదగిరి, రామోజీ వెంకటేశ్వర్లు, సుందర మురళీమోహన్, సింగం శేషయ్య, ఎడవెల్లి సత్యవతి సురేష్ కుమార్, బీసం విజయ్, సాగర్ల లింగస్వామి, రావిరాల కుమారస్వామి, దొమ్మట శీను, మునుగోటి యాదయ్య, శివరామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

## – పాల్గొన్న ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్





**బీబీనగర్, ఫిబ్రవరి 18 ( మనం న్యూస్):** శివరాత్రి పర్వదినోత్సవంలో భాగంగా మండలంలోని మహదేవపూర్ గ్రామంలో గల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఆలయ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కల్యాణంలో సర్పంచ్ వేణుగోపాల్ దంపతులు పాల్గొని తలంబ్రాలను సమర్పించారు. అనంతరం కల్యాణంలో పాల్గొన్న అతిథులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆకుల ప్రభాకర్, నాయకులు మార్కెట్ సింగిల్ విండో డైరెక్టర్ సంకూరి నాగరాజు, జైనపల్లి సర్పంచ్ మొరుగాడి బాలమల్లేష్ గౌడ్, బొర్ర రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య, నాయకులు బొర్ర రమేష్, పంజాల సతీష్ గౌడ్, పంజాల రమేష్ గౌడ్, రాజు, సుమన్, మునిగల్ల కృష్ణ, స్వామి రెడ్డి, పచ్చిమట్ల వంశీగౌడ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మా ఆధ్వర్యంలో ఉచిత బస్సులు

**నల్లగొండ, ఫిబ్రవరి 18 (మనం న్యూస్) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గత పది సంవత్సరముల నుండి నల్లగొండ పట్టణం నలుమూలల నుండి పానగల్ వరకు ట్రస్మా (తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ఉచిత బస్సులు ఏర్పాటు చేసి ఛాయా మరియు పచ్చల సోమేశ్వరాలయాలకు వెళ్లే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉన్నాయని ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి తెలిపారు.సహకరించిన ట్రస్మ నాయకులు యానాల ప్రభాకర్ రెడ్డి, ముక్కాముల నరసింహ యాదవ్, యం.డి బిక్షం,వి. రవీందర్ గౌడ్, పాముల అశోక్, జి.వి.రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బస్సులు ఉదయం నుండి సాయంత్రం వరకు నిరంతరాయంగా భక్తులకు బస్సు సౌకర్యం కల్పించారు.






# పరమేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి


## – ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**కేతేపల్లి, ఫిబ్రవరి 18 (మనం న్యూస్):** మహా శివరాత్రి హిందూ మతంలో అత్యంత ముఖ్యమైన పండుగల్లో మహాశివరాత్రి పర్వదినం ఒకటిగా పరిగణించబడుతుందని, ఆ పరమశివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆకాంక్షించారు. శనివారం మహా శివరాత్రి పర్వదినం శుభ సందర్భంగా కేతపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ప్రజలందరూ పరమశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శుభ ఫలితాలు పొందాలని అభిలాషించారు.



# ఇనుపాముల శివాలయంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ ప్రత్యేక పూజలు

**కేతేపల్లి, ఫిబ్రవరి 18 (మనం న్యూస్):** కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామములో మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు శ్రీ శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వరాలయంలో రాజ్యసభ ఎం.పి.బడుగుల లింగయ్య యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ బడుగుల మాట్లాడుతూ ...ఈ శివరాత్రిన భక్తులు భక్తి, శ్రద్ధలతో ఆ మహాశివునికి పూజలు చేసి ఆయన కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా ఆ మహాశివుడు చూడాలని కోరుకున్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పాలనలో తెలంగాణ ప్రభుత్వంలో పండగలకు, గుళ్లకు, పూజారులకు ప్రాధాన్యత పెరిగిందని తెలిపారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా శిథిలావస్థలో ఉన్న దేవాలయాలకు ఖర్చుకు వెనుకాడకుండా వాటిని పున: నిర్మిస్తున్నారని, దేవాలయాల వద్ద భక్తులకు అన్ని వసతులు కల్పిస్తున్నారని చెప్పారు.దేవాలయాల్లో దూప, దీప, నైవేధ్యాలకు నిధులు ఇస్తున్నారని, పూజారులకు ఎప్పుడూ లేని విధంగా వేతనాలు ఇస్తూ వారిని గౌరవించిన ఏకైక ప్రభుత్వం తెలంగాణదేనని చెప్పారు.కోరిన కోరికలు తీర్చే శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజాలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు.



# ఉమామహేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే నోముల భగత్ పూజలు

**త్రిపురారం, ఫిబ్రవరి 18 (మనం న్యూస్) :** త్రిపురారం మండలం నీలాయి గూడెం గ్రామంలో ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్. నల్గొండ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దలు,నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ కొండమ్మ బుచ్చిరెడ్డి,మహిళా అధ్యక్షురాలు మాద ధనలక్ష్మి వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, సైదులు, వివిధ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్బంగా ప్రత్యేక పూజలు

**తిరుమలగిరి, ఫిబ్రవరి18(మనం న్యూస్):** మహాశివరాత్రి పర్వదినం సందర్బంగా మండలంలోని జలాల్‌పురం గ్రామంలో శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయంలోని శివలింగానికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే తిరుమలగిరి మున్సిపాలిటి , రూరల్ పరిధిలోని



కోటిలింగాల కాలనీలో మంచులింగం దర్శనం, వినాయక టెంపుల్, గుండెపురి గ్రామాలలో గల శివాలయాలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తిరుమలగిరి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్, జలాల్‌పురం శ్రీమల్లిఖార్జున ఆలయ ఛైర్మన్ సత్యం, తెడ్డు భాస్కర్, వెంకన్న, ప్రవీణ్‌కుమార్, జయచందర్, నాని తదితరులు పాల్గొన్నారు.

## బండప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్ట్



**తిరుమలగిరి, ఫిబ్రవరి18(మనం న్యూస్):** తెలంగాణ శాసన మండలి డిప్యూటి ఛైర్మన్‌గా ఎన్నికైనా డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్‌ను జర్నలిస్ట్ బండారు జితేందర్ శనివారం కలిపి శుభాకాంక్షలు తెలిపారు.

# రోగులకు అల్పాహారం పంపిణి

**సూర్యాపేట, ఫిబ్రవరి 18(మనం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు 45వ వార్డు కౌన్సలర్ గండూరి పావనికృపాకర్‌ల కుమార్తె చిన్నారి జస్విక జన్మదినం సందర్బంగా స్థానిక జనరల్ ఆసుపత్రి నందు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో రోగులకు వారి సహాయకులకు అల్పాహారం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ తన కుమార్తె




చిన్నారి జిస్సియా తన కోరిక మేరకు జన్మదిన వేడుకలను నిరాడంబరంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే పట్టణంలోని అనాధలకు, బిక్షాటన చేసే వారికి అన్నదానం చేసినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ రమేష్‌చంద్ర, సెక్రటరి యాదా కిరణ్, ట్రేజర్ రాచకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భక్తి శ్రద్దలతో శివ రాత్రి పూజలు

**పెన్‌పహాడ్, ఫిబ్రవరి18(మనం న్యూస్):** మహాశివ రాత్రి పర్వదినం సందర్బంగా మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని శ్రీశంభు లింగేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం తెల్లవారు జామున స్వామి వారి అర్చన అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా భక్తులు అధిక సంఖ్యలో పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఈసందర్బంగా సర్పంచ్ ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈకకార్యక్రమంలో ఎంపీటీసీ మామిడి రేవతి పరందములు, ఆలయ ఛైర్మన్ బుచ్చిరెడ్డి, నారాయణరెడ్డి, నాగేశ్వర్‌రావు, కిరణ్, గోవర్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సైదులు, వెంకట్‌రెడ్డి, రాజు, నాగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి18(మనం న్యూస్):** పర్యావరణ పరిరక్షకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలో జరిగిన శ్రీశ్రీ పోతులూరి వీరబ్రందస్వామి వారి ఆరోధనిచ్చాల



సందర్బంగా నల్లగొండ సీడ్ బాల్స్ విద్యార్డులు సీడ్ బాల్స్ వారికి అందజేసి వాటిపై అవగాహన కల్పించారు. కాగా తిమ్మాపురం గ్రామ పరిసరాలలో సూర్యానారాయణ దేవాలయం గుట్టపైన అర్చకులు భక్తులు, దేవాలయ అధికారి రాజేందర్ , వైస్ ఎంపీపీ మారిపెద్ది భవాని తదితరులు సుమారు 100సీడ్ బాల్స్ వినరం జరిగింది. ఆలయంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# శివాలయంలో పండ్లు పంపిణీ చేసిన ఎంపీటీసీ

**ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి 18(మనం న్యూస్):** మండల కేంద్రంలోని శివాలయం వద్ద శనివారం ఆత్మకూర్ మండల ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి శివాలయంలో మండల ప్రజలందరిపై శివుని చల్లని చూపులు






ఉండాలని పూజలు నిర్వహించి ఉపవాసం ఉన్న భక్తులకు పండ్లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఉపసర్పంచ్ నవ్య భాస్కర్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్‌గౌడ్, యాస ఇంద్రారెడ్డి, మోత్కూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ, బొబ్బల ఇంద్రారెడ్డి, రాచమల్ల సత్తయ్య, పోతగాని మల్లేశం, పొన్నగాని జహంగీర్ రామలింగేశ్వరస్వామి దేవాలయ చైర్మన్, మాలగ క్రాంతి, లోడి ప్రదీప్, కోరె మల్లేష్, పంజాల రాజు, సోలిపురం అరుణ, బీసు ధనలక్ష్మీ, నాతి మల్లికార్జున్, యాస మహేందర్ పాల్గొన్నారు.



# ఘనంగా మహాశిరాత్రి వేడుకలు

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి18(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. అర్వపల్లిలోని ఉమా మహేశ్వరి స్వామి దేవాలయంలో జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ దపంతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# గుర్తు తెలియని వాహనం ఢీ కొని యువకుడి మృతి

### నెల వ్యవధిలో తండ్రి, కొడుకు మృతి......

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 18(మనం న్యూస్):** గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెల్పిన వివరాల ప్రకారం జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సైదుల మహేష్(31)



సూర్యాపేట జిల్లా కోదాడలోని ఒక గురుకుల పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్నాడు. శని, ఆదివారం సెలవులు కావడంతో తన స్వగ్రామం జాజిరెడ్డిగూడెం వస్తుండగా వేల్పుచర్ల గ్రామం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. కాగా నెల రోజుల క్రితమే మృతుని తండ్రి మరణించారు. కుటుంబానికి ఒక్కడే కొడుకు కావడంతో తల్లి రోదనలు పలువురిని కంటతడి పెట్టిచింది. పోస్టమార్టం నిమిత్తం మృతదేహాన్ని తుంగతుర్తి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కృష్ణమూర్తి తెలిపారు.

# శ్రీ భవానీ శంకరస్వామి దేవస్థానంలో విశేషపూజలు

**వలిగొండ, ఫిబ్రవరి 18(మనం న్యూస్):** వలిగొండ మండలం లోని రెడ్ల రేపాక గ్రామంలో గల శ్రీ భవానీ శంకర స్వామి దేవ స్థానంలో శని



వారం మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవున్ని కోరుకున్నామని తెలుపుతూ శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఏలేశ్వరం మల్లికార్జున స్వామి సన్నిధికి కిక్కిరిసిన జనం

**నాగార్జునసాగర్, ఫిబ్రవరి18(మనం న్యూస్):** నాగార్జునసాగర్ కృష్ణానది గుట్టపై వెలసిన ఏలేశ్వరం మల్లికార్జునస్వామి శనివారం మహాశివరాత్రి సంధర్బంగా భక్తులు తండోపతండాలుగా వెళ్లి దర్శించుకున్నారు. ఏలేశ్వరస్వామిని దర్శించుకోవడానికి ప్రజలు నాగార్జునసాగర్ నుండి ఏలేశ్వరం గుట్టకు లాంచ్‌పై ప్రయాణం చేస్తున్నారు. ఆ గుట్ట యొక్క పవిత్రతను తెలుసుకుని ప్రజలు భక్తి శ్రద్దలతో అభిషేకాలు, పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

# సీసీ రోడ్లను పరిశీలించిన సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్

**వలిగొండ, ఫిబ్రవరి18(మనం న్యూస్):** వలిగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని మధిర మల్లెపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్ సీసీరోడ్లను పరిశీలించారు. తదనంతరం వారు మాట్లాడుతూ వలిగొండ గ్రామపంచాయతీ ఎంఎన్ఆర్ జీఎస్ నిధుల నుండి గ్రామపంచాయతీ ఐటు కోట్లు రూపాయలు మంజూరు కాగా వాటిని పలువార్డులలో సీసీరోడ్లను వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లెర్ల భాగ్యమ్మ రాజు, స్థానిక వార్డుసభ్యులు పల్లెర్ల సుధాకర్, ఈతాప నరసింహ, బుంగపట్ల యాదలక్ష్మీ సుధాకర్, సింగిల్‌విండో డైరెక్టర్ రేగు కొమురయ్య, గ్రామ ప్రజలు రేగు శ్రీను, మల్గ రాములు, బండి నరసింహ, యార శ్రీశైలం, పల్లెర్ల రామచంద్రం, ఈతాప నరసింహ పాల్గొన్నారు.



# ఘనంగా శివరాత్రి వేడుకలు



**బీబీనగర్: ఫిబ్రవరి17, (మనం న్యూస్):** మండలంలోని చిన్నరావులపల్లి, వెంకిర్యాల, బీబీనగర్, కొండమడుగు, మహదేవపూర్, మక్తానంతారం గ్రామాల్లోని శివాలయాలలో శనివారం శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, సాంస్క ృతిక కార్యక్రమాలు జరిపారు. పలు ఆలయాల్లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, సర్పంచులు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, బక్కన బాలమణి దేవదాసు, అరిగె సుదర్శన్, దేవరకొండ వేణుగోపాల్, కడెం లతారాజేష్ బాబు, ఎంపీటీసీలు గోరుకంటి బాలచందర్, గండు బస్వయ్య, యర్కల విజయలక్ష్మి పాండురంగం గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్లు, ధర్మకర్తలు, తదితరుల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# స్టేజి డెకరేషన్ పరదాల బహుకరణ



**ఆత్మకూర్ (ఎం), ఫిబ్రవరి18(మనం న్యూస్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కళావేదిక అలంకరణ నిమిత్తం స్వర్గీయ దంతూరి లక్ష్మి రాజయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు దంతూరి వెంకటేశ్వర్లు (ఎంపీవో) మరియు దంతూరి మల్లికార్జున్ (టీఎస్‌పిడిసిఎల్ డిఇ)లు పాఠశాలకు 25వేల రూపాయల విలువైన నూతన డెకరేషన్ పరదాలు అందజేశారు. శనివారం శివరాత్రి సంధర్భంగా సర్పంచ్ జన్నాయికోడె నగేష్, నేతాజీ యువజనసంఘం అధ్యక్షులు ప్రతికంఠం శంతన్‌రాజు, కోరె మల్లేశంలు వాటిని అలంకరించి ప్రారంభించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజనమండలి ప్రధానకార్యదర్శి ఎలిమినేటి మురళీ, యువజనమండలి సభ్యులు ఎలగందుల శ్రీను, యాస కిరన్, మహేందర్, గడ్డం నరేష్, తొండల అనీల్, యాస సుభాష్, లోడి క్రాంతి, విశాల్, నరేష్, వినయ్, శివాజీ, మణికంఠ, అఖిల్, వసీం తదితరులు పాల్గొన్నారు.

# చెరుకుపల్లి గ్రామంలో ద్వజస్తంభ ప్రతిష్టాపన



**కేతేపల్లి,ఫిబ్రవరి 18(మనం న్యూస్) :** కేతేపల్లి మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో నిర్వహించిన ద్వజస్తంభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యేఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసిలు, సర్పంచులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**త్రిపురారం, ఫిబ్రవరి 18(మనం న్యూస్):** త్రిపురారం మండల కేంద్రానికి చెందిన ఎస్‌సి కాలనీ పడిశల నాగయ్య- రమణ చెందిన ఇల్లు ప్రమాద వర్షత్ కరెంటు షార్ట్ సర్క్యూట్ జరగడంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఉన్న బట్టలు బియ్యం డబ్బులు పూర్తిగా దగ్ధం అయిపోయాయి. సమాచారం తెలుసుకున్న నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి 5000 రూపాయలు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్ గ్రామ పార్టీ మహిళా అధ్యక్షురాలు చంద్రకళ అవిరెండ్ల చిన్న సైదులు పడిశల శేఖర్ పడిశల శంకర్ పడిశల ప్రసాద్ తదితరులున్నారు.

# అభివృద్ధే ఎమ్మెల్యే రెడ్యానాయక్ ధ్యేయం

## – జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు

**మరిపెడ, ఫిబ్రవరి 18 (మనం న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గ ప్రాంత అభివృద్ధి, లేవు నువ్వు తొందర పడలే కానీ వాస్తవం చెప్పనా ప్రజల సంక్షేమమే ఎమ్మెల్యే రెడ్యానాయక్ ధ్యేయమని, అనునిత్యం ప్రజల కోసం ప్రజా ప్రయోజనాల కోసం ఆలోచిస్తూ తన నియోజకవర్గ అభివృద్ధి కొసం అహర్నిషలు కృషి చేస్తున్న వ్యక్తి రెడ్యానాయక్ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. శనివారం ఆయన మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని 5వ వార్డులో టీయూఎఫ్ఐడీసీ పనులకు సంబంధించి సీసీల రెన్యూవల్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి కావాల్సిన సదుపాయాలను కల్పించటంలో ఎమ్మెల్యే ముందుంటారన్నారు.

మరిపెడ మేజర్ గ్రామ పంచాయతీ నుంచి మునిసిపాలిటీగా రూపాంతరం చెందాకా చిన్న పట్టణం అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కావాలని కొట్లాడి రూ.20కోట్లు టీయూఎఫ్ఐడీసీ తరపున తీసుకొచ్చారన్నారు. అందులో భాగాంగానే నేడు మరిపెడ పట్టణాన్ని చాలా వరకు సుందరంగా తీర్చి దిద్దుకున్నామన్నారు. ఈ నిధుల నుంచే మరిపెడ గ్రామంలో సీసీలు, డ్రైయినేజీలు, కమ్యూనిటీ భవనం, వైకుంఠధామం, డంపింగ్ యార్డు, మినిపార్కు, ఓపెన్ జిమ్, సెంట్రల్ లైటింగ్, హైమాస్ట్ లైటింగ్, వెజ్ మార్కెట్, ఇలా ఎన్నో పనులు ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు, టీయూఎప్ఐడీసీ నిధుల నుంచి నిర్మించుకుని నేడు పట్టణాన్ని సుందరీకరించుకున్నామన్నారు. అందులో భాగంగానే నేడు 5వార్డులో సుమారు రూ. 20లక్షలతో 200మీటర్ల మేర సీసీ రెన్యూవల్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇంకా రానున్న రోజుల్లో పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. ఆయన మరిపెడ వైద్యాధికారి డా. గుగులోత్ రవి, భారాసా నాయకులు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, పానుగోతు వెంకన్న, వస్రాం, తదితరులున్నారు.

## నేడు పాలడగు నాగయ్య సమగ్ర సాహిత్యం ఆవిష్కరణ సభ

అమరజీవి, ఖమ్మం జిల్లా వాసి పాలడగు నాగయ్య సమగ్ర సాహిత్యం ఆవిష్కరణ సభ ఖమ్మం మమత రోడ్‌లోని విన్‌ఫీల్డ్ హైస్కూల్‌లో సాయంత్రం ఆరు గంటలకు జరుగనుంది. జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగే ఈ సభకు ముఖ్య అతిథులుగా డాక్టర్ మండల స్వామి, రవిమారుత్, సిహెచ్ ఆంజనేయులు, పాలడుగు సరోజినీ దేవి, వురిమళ్ల సునంద, గుండెపాక నర్సయ్య, మందా దేవేంద్ర ప్రసాద్ హాజరు కానున్నారని జాషువా సాహిత్య వేదిక కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## 20న కడివెడు పూలు, కథల తోట పుస్తకాల ఆవిష్కరణ

తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కలం నుండి జాలువారిన కవితా సంకలనం కడివెడు పూలు, కథా సంకలనం కథల తోట పుస్తకాల ఆవిష్కరణ ఈ నెల 20న పాఠశాలలో ఉదయం 10 గంటలకు జరుగనుందని హెచ్ఎం కొమ్మవరపు కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా డిఇఓ సోమశేఖర శర్మ, ఎంఇఓ బాణాల రామాచారి, ప్రముఖ కవి మువ్వాశ్రీనివాసరావు తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. కథల పుస్తకాన్ని ప్రముఖ కథా రచయిత రాచమళ్ల ఉపేందర్, కవితల పుస్తకాన్ని ప్రముఖ కవి కోంద్రు బ్రహ్మం సమీక్షించనున్నారని తెలిపారు.

## 21న రెడ్‌బుక్ డేన శ్రీశ్రీ గీతాలాపన

ఈ నెల 21న రెడ్‌బుక్ డే సందర్భంగా మహాకవి శ్రీశ్రీ విగ్రహం వద్ద శ్రీశ్రీ గేయాల ఆలాపన ఉంటుందని నిర్వాహకులు మువ్వా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. హార్వెస్ట్, రెజొనెన్స్, న్యూఇరా విద్యార్థులతో ఈ గేయాలాపన ఉంటుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**–ఖమ్మం కల్చరల్, మనం న్యూస్**

# శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు

**భువనగిరి, ఫిబ్రవరి18(మనం న్యూస్):** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు భక్తి శ్రద్దలతో ఉపవాస దీక్ష చేపట్టి శివనామ స్మరణ చేసుకుంటూ మహాశివున్ని దర్శించు కున్నారు. పట్టణంలోని శివా లయాలలో వెలిసిన లింగ రూపదారుడైన శివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి పండ్లను నైవేద్యంగా సమర్పించు కున్నారు. పట్టణంలోని ప్రధాన శివాలయం పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో, ఆజాద్‌రోడ్‌లోని శివాలయంలో ఘనంగా శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. పచ్చలకట్ట సోమేశ్వరాయంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# శివ నామస్మరణతో మర్మోగిన దేవాలయాలు

## ........మహాశివ రాత్రి సందర్భంగా పొటేత్తిన భక్తులు



**చింతపల్లి ఫిబ్రవరి 18(మనం న్యూస్):** మహాశివరాత్రిని పురస్కరించుకొని చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్) శ్రీరామలింగేశ్వరస్వామి, భక్కా మర్కాండేయ దేవాలయాల్లో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అర్చకుల వేద మంత్రాలచే పరమశివునికి పంచమృతాభిషేకం అత్యంత వైభవంగా జరిపారు. స్వామి వారి రుద్రభిషేకం....భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి ఆలయాల్లో అభిషేకాలునిర్వహించారు. దీంతో ఒక్కడ చూసిన శివ నామస్మరణతో మర్మోగింది. సాయింత్రం 8 గంటలకు అత్యంత వైభవంగా శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్‌మల్లోజు జగన్‌చారి, ధర్మకర్తలు మాస మంజుల భాస్కర్, చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్, ఆకుతోట నరసింహా, అర్చకులు పాండే, కులకర్ణి మంజునాథ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సద్గురు సేవలాల్

## ....ఆధ్యాత్మిక చింతనతోనే మానసీక ప్రశాంతత సాధ్యం:టీపీసీసీ సభ్యులు బిల్యా నాయక్



**చింతపల్లి ఫిబ్రవరి 18(మనం న్యూస్)** :హైదరాబాద్‌లోని సింగరేని కాలనీలో బంజరా ఆరాధ్య దైవం సంత్ సద్గురసేవలాల్ జయంతి వేడులకు ముఖ్యఅతిథిగా టీపీసీసీ సభ్యులు కేతావత్ బిల్యానాయక్ శనివారం హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంజరాలను అన్నీ రంగాల్లో చైతన్యం పరచిప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జగన్‌లాల్ నాయక్, జాతీయ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ కిషన్ నాయక్, యువజన నాయకులు కిరణ్‌నాయక్, నేనావత్ జైపాల్ నాయక్ పాల్గొన్నారు.